# ప్రజల మాట ప్రగతి బాట



## చీకటి రోజులు ఇంకా కళ్లలో మెదులుతూనే ఉన్నాయి

కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేక చీకట్లో మగ్గిన రోజులు ఇంకా కళ్లలోనే మెదులుతున్నాయి. వ్యవసాయానికి సరిపడా కరెంట్ లేక అష్టకష్టాలు పడ్డాను. కండ్ల ముందు నీళ్లతడిలేక పంట ఎండిపోతుంటే దుఖఃం ఆపుకోలేపోయాను. లో ఓల్టేజీ కరెంట్ వల్ల మాటమాటకీ మోటర్లు కాలిపోయేవి. వాటిని బాగు చేయించడానికే మస్తు డబ్బులు ఖర్చయ్యేవి. ఒకానొక సందర్భంలో వ్యవసాయం చేసుడు మానేద్దామనిపించింది. మళ్లీ కేసీఆర్ సార్ ముఖ్యమంత్రిగా వచ్చి దండగనుకున్న వ్యవసాయాన్ని పండుగలా చేసుకునేలా చేసిండు. ఇప్పుడు కరెంట్‌కు, సాగు నీళ్లకు కొదువ లేదు.మళ్లీ సారే గెలవాలి మూడోసారి ముఖ్యమంత్రి కావాలి. నా ఓటు కారు గుర్తుకే ఓటు వేస్తా...

**–నల్లమోతు వెంకటేశ్వర్లు, రైతు, ఊట్కూర్, కామేపల్లి మండలం**



## కాంగ్రెసోళ్లు రైతులను నట్టేటముంచడం ఖాయం..

కాంగ్రెస్ వచ్చి ధరణి తీసేస్తే మళ్లీ వీఆర్వో వ్యవస్థ వచ్చి రైతులను నట్టేట ముంచడం ఖాయం. డబ్బులిస్తే ఒకరి పట్టా ఒకరికి మార్పులు జరుగుతాయి. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. కానీ ధరణి ఎత్తేస్తే మళ్లీ పాతరోజులు వచ్చి పైరవీలు, కొట్లాటలు, గొడవలు జరుగుతాయి. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాడం ఖాయం. రైతుల మద్ధతు పూర్తిగా కేసీఆర్ ప్రభుత్వానికే. నా ఓటు బీఆర్ఎస్‌కే.

**–మిర్యాల నాగేశ్, రైతు, యాతాలకుంట, సత్తుపల్లి మండలం**







## 24 గంటల కరెంటుతో రెండు పంటలు పండించుకుంటున్నాం..

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు. దీంతో వ్యవసాయం ప్రశాంతంగా చేసుకుంటూ రెండు పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంటు చాలు, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోండి అంటూ మాటలు చెబుతుంటే వారికి వ్యవసాయంపై అవగాహన లేదనిపిస్తుంది. ఆ పాలన మాకొద్దు. మళ్లీ పాతరోజులు చూడలేం. కేసీఆరే రావాలి.

**– కొనగంటి రామస్వామి, రైతు, యాతాలకుంట, సత్తుపల్లి మండలం**

## 3 గంటల కరెంటుతో చేతి పనోళ్లకు ఇబ్బందే..



కాంగ్రెస్ నాయకులు చెప్పే విధంగా మూడు గంటల కరెంట్ ఇస్తే మళ్లీ అందరికి ఇబ్బందే. తెలంగాణ రాక ముందు కరెంట్ సరిగ్గా రాకపోతే చేతిపని చేసుకునే వాళ్లు ఖాళీగా కూర్చునేవారు. కూలీలు సైతం తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. గ్రానైట్ కార్మికులకు పని లేకుండా పోయింది. సుతారీ పనులు చేసుకునే వాళ్లకు కూడా కరెంట్‌తోనే పని ఉంటుంది. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత ఎవరికి ఎలాంటి సమస్య లేదు. పుష్కలంగా కరెంట్ వస్తుంది. ప్రతి ఒక్కరికి చేతినిండా పని దొరుకుతున్నది. తిరిగి పాత రోజులు తీసుకొస్తామని చెప్పడం ఎంతరవకు కరెక్టు కాదు. మా మద్దతు బీఆర్ఎస్‌కే ఇస్తాం.

**–కొట్టె నాగభూషణం, తాపీ మేస్త్రీ, నాయుడుపేట, ఖమ్మం రూరల్**



## రైతుల బాధలు కాంగ్రెసోళ్లకు తెలుసా..

కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయం గురించి తెలియదు. మూడు గంటల కరెంటుతో పొలం పారదు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే అంత స్థోమత మాకు లేదు. తెలంగాణ ప్రభుత్వంలో ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుండడంతో రెండు పంటలు పండించుకుంటున్నాం. గత కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు అనుభవించాం. మళ్లీ ఆ పాలన వద్దు. కేసీఆరే మళ్లీ రావాలి.

**–భూముతక చెన్నకేశవులు, రైతు, యాతాలకుంట, సత్తుపల్లి మండలం**



## కేసీఆర్ వస్తేనే కష్టాలుండవు

మళ్లీ కేసీఆర్ వస్తేనే తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కరెంటు కష్టాలు ఉండవు. పొరపాటున కాంగ్రెస్ వస్తే విద్యుత్ కోతలు, పొలాల్లో ఇసుక మేటలు వేయక తప్పవు. కాంగ్రెస్ నేతలు కరెంటుపై అవగాహన లేక నాలిక పొడుగు మాటలు మాట్లాడుతున్నారు. అన్నదాతలు గుర్తెరిగి కాంగ్రెస్‌కు ఓటుతో వాతపెట్టాలి. తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి పథకాల వల్ల బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు పెరిగాయి. కరెంటు 24 గంటల ఉండడం వల్ల సాగునీటి వాడకం పెరిగి సాగు విస్తీర్ణం పెరిగింది.

**–వెంకటేశ్వర్లు, రైతు, తిరుమలాయపాలెం**

## ధరణిని తీసివేస్తే మళ్లీ గొడవలే



భూములకు రక్షణ కవచంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తెచ్చింది. దీంతో ఎవరి భూమి ఎంత ఉందనేది సెల్‌ఫోన్‌లో కనపడుతుంది. గతంలో పహాణీల విధానం ద్వారా రైతుకు తెలవకుండానే అనేక మార్పులు జరిగాయి. మా తండాలో సైతం చాలా పంచాయితీలు వచ్చాయి. వీటిని చక్కదిద్దేందుకు సీఎం కేసీఆర్ ధరణి తీసుకురావడంతో ఎలాంటి గొడవలు లేవు. భూమి కౌలుకు ఇస్తే బాండ్‌లు రాయించాలని చెప్పడం.. రికార్డుల్లో కౌలు రైతుల పేరు చేర్చడం సరికాదు. దీంతో అసలైన రైతులకు, కౌలు రైతులకు మధ్య పంచాయితీ వచ్చే అవకాశం ఉంది. రైతులకు వ్యతిరేకంగా మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఓట్లతో తగిన రీతిలో బుద్ధి చెబుతాం. **–జర్పుల లక్ష్మణ్‌నాయక్, రైతు, గుండాలతండా, ఖమ్మం రూరల్**

## పథకాలతో ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



సీఎం కేసీఆర్ తొమ్మిదేన్నరేళ్లుగా అనేక పథకాలు పెట్టి అమలు చేస్తున్నారు. మా ఇంట్లోనే కాదు.. నాకు తెలిసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం అందించింది. ఇంతమంచి పనులు చేసిన ఏ ఒక్కరూ కేసీఆర్ పాలనను వదులుకోరు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరికి ఏ అవసరం ఉంటుందో గుర్తించి వారికి అవసరమైన పథకాలు పెట్టి అందజేశారు. మా గ్రామంలో సీసీ రోడ్లు సైతం బాగా వేశారు. ఇంతమంచి సౌలతులు వదులుకొని మూడు గంటలు కరెంట్ ఇస్తామని చెప్పే నాయకులకు ఓట్లు ఎలా వేస్తారు. చీకటి తొలగించి వెలుగులు తీసుకొచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్. మేము బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తాం.

**–గొర్రె నవీన్, నాయుడుపేట, ఖమ్మం రూరల్**

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి..



ధరణిని రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌కు రైతులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి. తెలంగాణ ప్రభుత్వం ధరణి ద్వారా భూములకు రక్షణ కల్పిస్తే.. కాంగ్రెస్ దానిని రద్దు చేసి మళ్లీ భూములను భూస్వాముల పాలు చేస్తామంటున్నది. ధరణి రద్దయితే ఆక్రమణదారుల ఆగడాలు పెరుగుతాయి. మళ్లీ పట్వారీ వ్యవస్థ తెచ్చి రోజుకొకరి పేరున భూమి మారే పరిస్థితులు వస్తాయి. అందుకే కాంగ్రెస్‌ను రానివ్వొద్దు. ధరణిని రద్దుకానీయొద్దు. మా మద్దతు బీఆర్ఎస్‌కే.

**–చామకూరి సునీల్, రైతు, పిండిప్రోలు, తిరుమలాయపాలెం మండలం**

## కరెంట్ కష్టాలు తీరాయి



కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేకపోవడంతో పంటలు పండించుకోలేకపోయాం. కోతలతో పంటలు పండించాలంటే చాలా కష్టంగా ఉండేది. కానీ.. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఏమీ లేవు. రైతులకు కరెంట్ ముఖ్యం. 24 గంటల కరెంట్ ఉండాల్సిందే. లేకపోతే మళ్లీ వ్యవసాయం కష్టంగా మారుతుంది. కేసీఆర్ దయవల్ల ఇప్పుడు బావులు, బోర్లలో నీరు పుష్కలంగా ఉంది. నీరు బాగా దొరుకుతుంది. రెండు పంటలు పడుతున్నాయి. నిరంతరాయంగా కరెంట్ రావడంతో ప్రజలకు, రైతులు, వినియోగదారులకు చాలా మంచి వసతి దొరికింది. వ్యవసాయం చేస్తున్న రైతుల కష్టాలు కేసీఆర్ వచ్చిన తర్వాతే లేకుండా పోయాయి. మా మద్దతు బీఆర్ఎస్‌కే.

**–ముల్కూరి శ్యాంసుందర్‌రెడ్డి, రైతు, గైగోళ్లపల్లి**



## పైరవీకారులతో పనిలేదు

గతంలో పాస్ పుస్తకాలు కావాలంటే చాలా ఇబ్బందులు పడ్డాం. ధరణి రాక ముందు పైరవీకార్లతో కలిసి వెళితే ఏళ్లతరబడి కాని పని ఒక్క రోజులో ధరణి వచ్చిన తర్వాత అయిపోయింది. ఎవరి అవసరం లేకుండా నేరుగా మీ సేవలో వెళ్లి ఎలాంటి లంచాలు లేకుండా పని పూర్తయింది. సామాన్య రైతులకు ధరణితో చాలా ఉపయోగం. కేసీఆర్ వచ్చిన తర్వాతనే భూములకు రేట్లు వచ్చాయి. ప్రతి రైతుకు ధరణితో ధైర్యం వచ్చింది. రైతుబంధు, రైతుబీమా కూడా వచ్చింది. ధరణితో రైతుల కష్టాలు తీరాయి.

**–బానోత్ భిక్షంనాయక్, రైతు, గుర్వాయిగూడెం**

## ధరణితో పట్టాలయ్యాయి



ధరణి రాక ముందు చాలా సమస్యలు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం భూములకు పట్టాలు ఇచ్చింది. సొంతం భూములు పట్టాలు కావాలంటే ఇబ్బందులు పడిన రైతులకు ధరణి రావడంతో ఎంతో భరోసా వచ్చింది. ఆఫీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం దొరకని సమస్యకు ధరణి వచ్చిన తర్వాత ఒక్కరోజులోనే పాస్ పుస్తకం వస్తున్నది. ఎవరికీ లంచం ఇవ్వకుండా రైతు సొంతంగా ఎలాంటి పైరవీలు లేకుండా పని అయిపోతున్నది. గతంలో ఏళ్లతరబడి తిరిగినా కానీ పని ధరణితో వెంటనే అవుతున్నది. పైరవీకారులు లేరు. కేసీఆర్ వచ్చిన తర్వాత పాస్ పుస్తకాలు ఇవ్వడం.. ధరణితో ఎలాంటి సమస్యలు లేవు.

**–ఏడుకొండలు, రైతు, పెరికసింగారం, కూసుమంచి మండలం**

## అందరికి మంచి జరిగింది



సీఎం కేసీఆర్ పాలనను ఎంతో మంది మెచ్చుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లు సైతం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను చూసి వాళ్లు కాపీ కొడుతున్నారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి కరెంట్ కూడా చాలా అవసరం ఉంటుంది. అట్లాంటిది మూడు గంటల కరెంట్ మాట మట్లాడిన కాంగ్రెస్ నాయకులను ఎందుకు నమ్మాలి. వారికి అసలు కరెంట్ అంత వద్దు అనే అర్హత లేదు. ప్రతి ఒక్క కుటుంబానికి కరెంట్ చాలా అవసరం. ఇండ్లలో ఇస్త్రీ చేసుకునే వాళ్లు కూడా కరెంట్ మీద ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం ఎప్పుడు కావాలంటే అప్పుడు కరెంట్ ఇస్తున్నారు. ఇంతమంచి సౌలతు చేసిన సీఎం కేసీఆర్‌కు నా మద్దతు ఉంటుంది.

**–కోయిల రామారావు, చిరువ్యాపారి, నాయుడుపేట, ఖమ్మం రూరల్**